జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 15 | ఆగస్టు | 2025 • పేజీలు : 6

## నూతన విద్యుత్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,ఆగస్టు 14,(ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండలం,అంకంపాలెం పంచాయతీ ఎర్రగుంపు గ్రామంలో నూతనంగా మంజూరైన విద్యుత్ లైన్ పనులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శంకుస్థాపన చేసారు.ఈ సందర్భముగా జారే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజలకోసం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ

మిగతా 2 లో...



### వీధి కుక్కల ఉచ్చులో....

# ప్రజల జీవన భయం..

**చిన్నారి పై దాడితో గ్రామంలో ఆందోళన, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి**

**అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 14, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి గ్రామంలో వీధి కుక్కల సమస్య ముదురుతోంది. నిరాధారంగా తిరుగుతున్న ఈ కుక్కలు గ్రామంలోని ప్రధాన వీధులు, గల్లీలు, రహదారులు అన్నీ ఆక్రమించేసినట్లుగా కనిపిస్తున్నాయి. పగలు, రాత్రి అనే తేడా లేకుండా గుంపులుగా తిరుగుతున్న ఈ కుక్కలు ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి.< గురువారం మధ్యాహ్నం గ్రామంలోని పెద్ద వీధిలో ఆడుకుంటున్న లాకావత్ హర్షత్ రామ్ నాయక్, బాలాజీ కుమారుడు, వయసు 4 సంవత్సరాలు అనే చిన్నారి పై ఒక్కసారిగా కుక్కల గుంపు దాడి చేసింది. ఈ దాడిలో బాలుడికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. చిన్నారి అరుపులు విని దగ్గరలో ఉన్న పెద్దలు పరుగెత్తుకుని వచ్చి కుక్కలను తరిమేశారు. గాయపడిన బాలుడికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించారు. ఈ సంఘటనతో గ్రామ ప్రజల్లో

మిగతా 2 లో...



# అప్మెల్ ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తాం...

### — డిప్యూటీ సీఎం భట్టి

**కొత్తగూడెం (సింగరేణి), ఆగస్టు 14, (ప్రజాజ్యోతి ):** సింగరేణి అనుబంధ సంస్థ ఆంధ్ర ప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్ (అప్మెల్ ) ను ప్రపంచ స్థాయి పోటీలో నిలిచేలా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. గురువారం విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలో ఉన్న అప్మెల్ ను సింగరేణి సీఎండీ బలరాంతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమల విడిభాగాల తయారీ, పాత యంత్రాల మరమ్మత్తులో అప్మెల్ కు ఉన్న సాంకేతిక వనరులు, మానవ వనరులు విశేషమని ఆయన పేర్కొన్నారు. “అధికారులు, కార్మికులలో నిబద్ధత, సక్రమ వినియోగం, పోటీ ఆలోచన ఉంటే మేము కూడా ప్రపంచ స్థాయిలో నిలుస్తాం” అని భరోసా కల్పించారు. సంస్థ అభివృద్ధికి త్వరలోనే కన్సల్టెన్సీ నియమించి, వారు స్థానిక పరిస్థితులపై నివేదిక ఇస్తారని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా ముందడుగు

మిగతా 2 లో...

## మావోయిస్టుల స్మారక స్తూపాలు కూల్చివేత

- వేర్వేరు ప్రదేశాల్లో నాలుగు మావోయిస్టుల స్మారక స్తూపాలు కూల్చివేత
- ఆయుధాలు పేలుడు పదార్థాలు స్వాధీనం.

**చర్ల, ఆగస్టు 14:(ప్రజా జ్యోతి ):** తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలోని పామేడ్ టార్రెమ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ లో భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయి. ఉద్దమల్లా అడవిలో మావోయిస్టులు నిర్మించిన స్మారక చిహ్నాన్ని కూల్చివేసారు, కోమట్ పల్లి అడవి నుండి ఆయుధాలు, పేలుడు పదార్థాలు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ లో భాగంగా సుక్మా జిల్లా నుండి కోబ్రా 208, సి ఆర్ పీ ఎఫ్ 228 కోబ్రా 203 బెటాలియన్ ల సంయుక్త బృందాలు థానా పామేడ్ ప్రాంతంలోని గుండ్రాజ్ గూడెం, బాద్సేన్ పల్లి,



మిగతా 2 లో...

## తెలంగాణకు శ్రీరామరక్ష కేసీఆర్



- అబద్దాలు ప్రచారం చేయటం లో కాంగ్రెస్ యూనివర్సిటీ గొప్పది
- అధ్వానంగా నియోజకవర్గ రోడ్లు పట్టణానికి పరిమితమైన భద్రాచలం ఎమ్మెల్యే
- ఎక్కడ చూసినా ఫుడ్ పాయిజన్ లు .. విద్యార్థుల కన్నీళ్లే
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

2 లో...

# శ్రీవిద్య ప్లే కిడ్స్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

- మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్



**భద్రాచలం టౌన్, ఆగష్టు 14 (ప్రజాజ్యోతి)** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలకు విరుద్ధంగా ఎవరికి ఇష్టం వచ్చిన రీతిగా వాళ్లు అధిక ఫీజు లను వసూలు చేస్తున్నారని పేద మధ్యతరగతి కుటుంబాలకు అధిక భారంగా మారుతుందని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన ఎంఈఓ రమాదేవికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి శ్రీవిద్య ప్లే కిడ్స్ స్కూల్ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్లే గ్రౌండ్ కూడా లేదని ఎమర్జెన్సీ సంబంధిత అగ్నిమాప ఎక్యుమెంట్స్ కూడా లేవని ఇంత నిర్లక్ష్యంగా ఏజెన్సీలో ప్రైవేట్ స్కూళ్ల నిర్వహణ ఏంటని ఆయన ప్రశ్నించారు విద్యాహక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ నిరుపేద పిల్లలకు 25% రాయితీ కల్పించాలని అది ప్రైవేట్ విద్యాసంస్థలు అమలు చేయకపోవడం చాలా దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు ఏజెన్సీ విద్యార్థులవిద్య పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏజెన్సీ విద్యను మెరుగుపరచాలని ప్రవేట్ స్కూల్లో అధిక ఫీజుల దోపిడిని నియంత్రించాలని విద్యా శాఖకు సపరేట్గా ఒక మంత్రి నియమించి జరుగుతున్న అన్యాయం పట్ల స్పందించాలని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటువిద్యాసంస్థలు దోపిడిని అరికట్టాలని ఎస్సీ ఎస్టీ నిరుపేద విద్యార్థులకు రాయితీ కల్పించాలని ప్రైవేట్ విద్యాసంస్థల నిర్లక్ష్యాన్ని విడనాడాలని ఆయన తెలిపారు సరైనటువంటి వసతులు లేకుండా అంగు ఆర్భాటాలతో ఆకట్టుకుని కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆయన వాపోయారు ఈ విషయం పట్ల ఎంఈఓ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్తామని ఆయన అన్నారు స్థానిక ఎంఈఓ శ్రీవిద్య ప్లే కిడ్స్ యాజమాన్యంపై చర్యలు చేపట్టని పక్షంలో ప్రత్యక్ష ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఎంఈఓ స్పందించి ఇట్టి సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది

## బిజెపి హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**టేకులపల్లి,ఆగష్టు14, ప్రజాజ్యోతి:** మండలంలో బీజేపీ పార్టీ మండలం అధ్యక్షులు తేజావత్ శంభునాయక్ ఆధ్వర్యంలో గురువారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల,కస్తూరిబా జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి టేకులపల్లి ఎమ్మార్వో ఆఫీస్ నుండి బోడు సెంటర్, బస్టాండ్ సెంటర్ వరకు జాతీయ జెండాలు చెత్తపట్టి నినాదాలు ఇస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ హతిరం నాయక్,నియోజకవర్గం నాయకులు పూన్య నాయక్,టేకులపల్లి మండలం కన్వినర్ రవి రాథోడ్ గారు,అలాగే జిల్లా కన్వినర్ బాలాజీ నాయక్,పార్టీ సినియర్ నాయకులు ద్రావ్ సింగ్,ఇస్లావత్ రాములు నాయక్, బాల,ప్రసాద్,బాలకృష్ణ,గ్రావిటి స్కూల్ హెచ్ఎం గురుమూర్తి ,కస్తూరిబా స్కూల్ టీచర్ పార్వతి ,గ్రావిటి స్కూల్ టీచర్ గంగా , విద్యార్థులు, టేకులపల్లి మండలం ప్రధాన కార్యదర్శు లు నాగేందర్,సురేష్ నాయక్,మండలం కిసాన్ మోర్చా అధ్యక్షులు రాందాస్ నాయక్,టేకులపల్లి మండల నాయకులు నవీన్, జమాల్, రాజు, జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ అధికారిగా ఎన్నికైన ఎంపీఓ వెంకటేశ్వరరావు



**పినపాక, ఆగష్టు 14(ప్రజాజ్యోతి)** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీగా విధులు నిర్వహిస్తున్న కంటిపూడి వెంకటేశ్వరరావు సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బర్లిఫిట్, ప్రగతి మైదాన్ నందు జరగనున్న 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తన కార్యాలయంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగిగా అవార్డును అందుకోవటం చాలా సంతోషాన్ని కలిగించడమే కాకుండా ఉద్యోగ బాధ్యతల పట్ల మరింత అంకితభావంతో పనిచేయడానికి దోహదపడుతుందని, అవార్డు అందుకోవడంలో పినపాక మండల ప్రజల సహకారం వారి తోడ్పాటు మరువలేనిదని.... ఉన్నత అధికారులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, 23 గ్రామ పంచాయతీల సెక్రటరీలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు.

## జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి విజయం పట్ల హర్షం



**ఇల్లందు, ఆగస్ట్ 14, ప్రజాజ్యోతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం సంతోషకరమని, దీనికి హర్షం ప్రకటిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ పేర్కొన్నారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని, ముఖ్యంగా పులివెందులలో 30 సంవత్సరాల నుండి ఎన్నికలు జరగకుండా అడ్డుకున్న జగన్మోహన్ రెడ్డి అరాచకానికి ఈరోజు కూటమి ప్రభుత్వం సంకెళ్లు తీసిందని, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటును వినియోగించుకొని భారీ మెజార్టీతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించారని, ఇది చంద్రబాబు నిబద్ధత కూడిన పాలనకు నిదర్శనమన్నారు. రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ మరింత ముందుకు వెళుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువ నేత, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో తెలుగుదేశం పార్టీ అటు ఆంధ్ర ప్రదేశ్, ఇటు తెలంగాణలో మంచి విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లోనూ తెలుగుదేశం పార్టీ తెలంగాణ ప్రాంతాల్లో తమ సత్తాను చాటుతుందని తెలిపారు. ఈ సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పాలమలు బాలకృష్ణ, దేశావత్ శ్రీహరి, టీడీపీ సీనియర్ నాయకులు కారు నర్సన్న, మైపా బాలరాజు, అయ్యోరి నాగరాజు, కంది రవి, దగుల లింగయ్య, వేమూరి సల్మాన్ రాజ్, దాసరి గోపాలకృష్ణ, దేవరకొండ నవీన్, రాజేష్, ముక్కు శ్రీవేద్ వాసం వినీత్, చిటికెల క్రాంతి, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**టేకులపల్లి,ఆగష్టు 14,ప్రజాజ్యోతి :** గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు గోపికమ్మలుగా, కష్ణులుగా తమ తమ వేషధారణలతో అందమైన నత్యాలతో అబ్బురపరిచారు. చిన్నికృష్ణులు ఉట్టికొట్టేందుకు పోటీపడ్డారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది శ్రావణ మాసంలో క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు.వేణు మాధవుడు లోకానికి గురువు. గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపాడు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లాడుగా.. తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు. అంతేకాదు గోప బాలకుడిగా, సోదరునిగా, అసురసంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు పోషించాడు. కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమే. అందుకే కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారు. అందుకే కృష్ణాష్టమి వస్తోందంటే దేశవ్యాప్తంగా సందడి నెలకొంటుంది. ఈ పవిత్రమైన రోజున చిన్నారులను కన్నయ్య రూపంలో అలంకరించి పూజిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కృష్ణాష్టమి ఆగస్టు 16వ తేదీ శనివారం నాడు వచ్చింది. శనివారం హాలిడే ఉన్నందున ముందస్తుగా పాఠశాలలో వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మాచారి , కరస్పాండెంట్ బోడ పుణ్య నాయక్, ఉపాధ్యాయులు గంగా , సుధాకర్,భవాని,సునీత, లలిత, సరస్వతీ, రేణుక, రజిత, కావ్య విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన అవసరం

- రైతు పొలంబాట కార్యక్రమంలో డిఈ జీవన్ కుమార్



**పినపాక, ఆగష్టు 14(ప్రజాజ్యోతి) :** వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్ సూచించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పొలం బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని జానంపేట, పినపాక, ఈ. బయ్యారం గ్రామాల వ్యవసా య క్షేత్రాల్లో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రైతుల పొలాల్లో వంగిపోయిన స్తంభాలను సరిచేశారు. అనంతరం వర్షాకాలంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. విద్యుత్ సమస్య వచ్చినప్పుడు సొంతంగా మరమ్మతులు చేయొద్దన్నారు. ట్రాన్స్ఫార్మర్ చెడిపోయినా విద్యుత్ శాఖ వాహనంలోనే తీసుకెళ్లి మరమ్మతులు చేసి ఇస్తామని తెలిపారు. ప్రతీరైతు అధికారికంగా కనెక్షన్ తీసుకుని విద్యుత్ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్, వీరారెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్లు, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ తాసిల్దార్ గా లంకపల్లి వీరభద్రం ఎంపిక



**టేకులపల్లి,ఆగష్టు14,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వృత్తి ధర్మంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఉత్తమ ఉద్యోగుల ఎంపిక ప్రక్రియలో టేకులపల్లి తాసిల్దార్ గా లంకపల్లి వీరభద్రం బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే భూ భారతి దరఖాస్తులు, ఆన్లైన్ ప్రక్రియ,రేషన్ కార్డులు, క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్స్, రెవెన్యూ సంబంధిత, ఇతర సమస్యలకు పరిష్కారంలో చూపించిన చొరవతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉత్తమ తాసిల్దార్ గా ఎంపిక చేశారు. ఈ ఎంపికపై మండలంలోని ప్రజాప్రతినిధులు,అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా నేతాజీ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ను సన్మానించిన నాయకులు





**పాల్వంచ(రూరల్),ఆగష్టు 14,ప్రజా జ్యోతి:**నేతాజీ యువజన సంఘం 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాల్వంచ పట్టణ పరిధి వనమా కాలనీలోని ఆ సంఘం కార్యాలయంలో నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పించి,కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా సమాజానికి ఎస్.జె.కె.అహ్మద్ చేస్తున్న సేవలను అభినందిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్, యూత్ కాంగ్రెస్ పాల్వంచ పట్టణ ఉపాధ్యక్షుడు భార్గవ్ సాయి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎం.డి. మంజూరు,తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు ఆయనను ఘనంగా సన్మానించారు.నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ నేతృత్వంలో మరెన్నో సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడమే కాదు,ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కూడా చాలా అవసరం అని అన్నారు. సమాజసేవతో పాటు ప్రజలకు చట్టాలపై పూర్తిగా అవగాహన కల్పించడానికి కూడా నేతాజీ యువజన సంఘం కృషిచేస్తోందన్నారు.పేద విద్యార్థులకు అండగా ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేపట్టాం.కరోనా సమయంలో కూడా శానిటైజర్లు, మాస్కులు అందజేసి,కరోనాపై ప్రజలకు,విద్యార్థులకు అవగాహన కల్పించాం అని తెలిపారు. ప్రస్తుతం యువకులకు క్రీడా స్ఫూర్తి, దేశభక్తి పెంపొందిస్తున్నాం. నేతాజీ యువజన సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు మునుముందు ఇలానే కొనసాగిస్తూనే ఉంటాం అని ఆయన స్పష్టం చేశారు.అనంతరం జరిగిన దేశభక్తి గీతాల ఆలాపన కార్యక్రమంలో సినీ జానపద గాయకులు పెద్దిపాక విజయ్,న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు షేక్ ఖాసిం, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ బాషా తమ పాటలతో అందరిని అలరించి ప్రశంసలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ అక్బర్, అబ్దుల్ రజాక్, అబ్దుల్ రావూఫ్, ఎం.సంతోష్,పి.రమేష్,ఉబ్బెన శ్రీను,ఓలపల్లి రాంబాబు, సక్కుబాయి,విజయ,ప్రవళిక,హరి సాయిరాం,చిమ్మి నాయుడు,బవ్ సింగ్, ఎం.డి.ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పేలిన ప్రెషర్ ఐఈడి బాంబు

- డిఆర్ జి అధికారికి గాయాలు



**చర్ల , ఆగష్టు 14 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో మంగళవారం భైరామ్గఢ్ ప్రాంతంలోని ఇంద్రావతి ప్రాం తంలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ కోసం జిల్లా రిజర్వ్ గార్డ్ (డి ఆర్ జీ ఎస్ టి ఎఫ్ బృందాలు బయలుదేరాయి. ఆపరేషన్ సమయంలో గురువారం మధ్యాహ్నం, బీజాపూర్ డి ఆర్ జి కి చెందిన సబ్–ఇన్స్పెక్టర్ ప్రకాష్ చట్టికి ప్రెజర్ ఐ ఈ డి పేలుడు కారణంగా కుడి చీలమండలో స్వల్ప గాయం అయింది. గాయపడిన అధికారి పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉంది. ప్రథమ చికిత్స అనం తరం గాయపడిన అధికారిని సంఘటన స్థలం నుండి సురక్షితంగా తరలించి, మెరుగైన వైద్య సౌకర్యం కోసం ఉన్నత వైద్య కేంద్రానికి పం పారు.ఈ ప్రాంతం లో భద్రతా బలగాల సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి .

# నూతన జెకె 5 ఓసిని ప్రారంభించాలి

- కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలి
- ఐఎన్టియుసీ ఆధ్వర్యంలో జియం కార్యాలయం ముందు ధర్నా
- జియంకు వినతిపత్రం అందజేత






**ఇల్లందు, ఆగస్ట్ 14, ప్రజాజ్యోతి:** నూతన జెకె 5 ఓసిని ప్రారంభించాలని ఐఎన్టియుసీ ఇల్లందు ఉపాధ్యక్షుడు జె వెంకటేశ్వర్లు, సెంట్రల్ జనరల్ సెక్రెటరీ గోచికొండ సత్యనారాయణ లు డిమాండ్ చేశారు. గురువారం ఐఎన్టియుసీ ఆధ్వర్యంలో జియం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన జెకె 5 ఓసిని వెంటనే ప్రారంబించాలన్నారు. కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలని కోరారు. సింగరేణి కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలని, జులై 31న జరిగిన మెడికల్ బోర్డులో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఐఎన్టియుసి భావిస్తుందని, అందువల్ల ఆ బోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని కోరారు. అండర్ గ్రౌండ్ లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్, ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుడి సంవత్సర జీవితంలో మూడు నెలలు ఇన్కమ్ టాక్స్ కట్టడానికే సరిపోతుందని, అందువల్ల కనీసం అధికారుల లాగా పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని పేర్కొన్నారు. సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతన బదిలీ విధానం కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నందున ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. సింగరేణి వైద్యశాలలో నాణ్యతతో కూడిన మందులను అందుబాటులో ఉంచాల ని, నాణ్యతలేని మందుల వల్ల కార్మికు లు, వారి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేరుల సమస్యను వెంటనే తీర్చాలని తెలిపారు. బిజినెస్ పెండింగ్లో ఉన్న 3700 కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించాలని కోరారు. నూతన బొగ్గు గనులను సింగరేణిలో త్వరితగతిన ప్రారంభించాలన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేదనలను పెంచాలని కోరారు. మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృష్ట్యా అన్ని గనులు. విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్స్, రెస్టు రూమ్ లలో ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏరియా జియంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ నాయకులు మహబూబ్, భూక్య నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం, ఐఎన్టియుసి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా చేయాలి





**ఇల్లందు, ఆగష్ట్ 14, ప్రజాజ్యోతి:**వ్యవసాయం సీజన్ కావడంతో రైతులకు యూరియా కొరతను నివారించి రైతాంగానికి సరిపడా యూరియాను ప్రభుత్వం అందించాలని సిపిఐ (యంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు అవునూరి మధు డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ (యంఎల్)న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రి సెంటర్ లో రాస్తారోకో నిర్వహించిన అనంతరం వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి సరిపడా యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. యూరియా కొరకు రైతాంగం నెల రోజుల నుండి పనులు మానుకొని విక్రయ కేంద్రాల వద్ద క్యూలో నిలబడి పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు దేశానికి వెన్నెముకని, రైతే రాజు అంటూ రైతన్న సమస్యలను పాలకులు విస్మరిస్తున్నారని విమర్శించారు.యూరియా కొరకు నెల రోజులుగా రైతాంగం ఆందోళనలు చేస్తున్నప్పటికిని ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి రైతాంగానికి సరిపడ యూరియాను అందించాలని,లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (యంఎల్) న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి వాంకుడోత్ మోతిలాల్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూక్య శ్యామ్, డి. ప్రణయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపులలో జోక్యం వద్దు

- గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ



**చర్ల , ఆగష్టు 14:(ప్రజా జ్యోతి ):**చర్ల మండలం గురువారం సుందరయ్య కాలనీ గ్రామం లో ఇర్ప.ప్రకాష్ దొర అధ్యక్షతన జరిగిన సమావేశంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతాలలో ప్రభుత్వం ఆదివాసుల ఆర్థిక అభివృద్ధికై డీసెల్టింగ్ పేరుతో ఆదివాసులకు ఉపాధి నిమిత్తం ఇసుక ర్యాంపులు మంజూరు చేశారని, అట్టి ఇసుక ర్యాంపుల పై గిరిజనేతరుడైన బోరా పెద్దిరెడ్డి నాకు ఢిల్లీ లెవెల్ లో పరిచయాలు సీఎం ఓ ఆఫీస్ నుండి పరిచయాలు ఉన్నాయి అని లోకల్ ఎమ్మెల్యే ఒకపక్క, మాజీ ఎమ్మెల్యే మరోపక్క ఉన్నారని మాటలు చెబుతూ ఆదివాసుల మధ్య చిచ్చు పెడుతూ ఆదివాసుల ఇసుక ర్యాంపుల లో ఉపాధిని కేసులపేరుతో అడ్డుకుంటూ పబ్బం గడుపుతున్నా పెద్దిరెడ్డి ఖబడ్దార్ అని అన్నారు. భారత రాజ్యంగం ఆదివాసుల అభివృద్ధి కోసం ఐదో షెడ్యూల్ పొందుపరిచి, 1/70 చట్టం, పెసా పార్లమెంట్ చట్టాలు, అటవీ హక్కుల గుర్తింపు చట్టం బలమైన చట్టాలు ఉన్నప్పటికీ , బోర పెద్దిరెడ్డి లాంటి గిరిజనేతర వ్యక్తి ఆదివాసుల ఆర్థిక అభివృద్ధిని అడ్డుకుంటే తగిన శాస్త్రి చెప్తాం అని అన్నారు ఏజెన్సీలో నీకేం పని ఆదివాసుల అభివృద్ధి కోసం ప్రభుత్వం రీచులను మంజూరు చేస్తే ఇసుక రీచులు నా చేతిలో ఉన్నాయని ఆదివాసులను తప్పు దొవ పట్టిస్తే ఆదివాసి సంఘాలు చూస్తూ ఊరుకోమనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహిళలు కాక. పార్వతి, ఇర్ప. రూప, ఇర్ప. చిట్టెమ్మ, యలగల. శాంత, సుంకరి. సమ్మక్క, సుంకరి. లక్ష్మి, కల్లూరి. నాగమ్మ, పాలెం. కమలమ్మ, మోడెం. సమ్మక్క,గొండ్వాన సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం. వరప్రసాద్ పాలెం. నాగరాజు ఇర్ప. అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను,కోటీశ్వరులనుగా చేయడంలో భాగంగా కిన్నెర మండల మహిళ సమాఖ్య శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న డి ఆర్ డి వో విద్య చందన





**పాల్వంచ(రూరల్),ఆగస్టు 14,ప్రజా జ్యోతి:** గురువారం నాడు మండల పరిధిలోని కిన్నెర మండల మహిళా సమైక్య శిక్షణ కార్యక్రమంలో, నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిన్నెర మండల మహిళ సమాఖ్య అధ్వర్యం లో కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం లో అందరూ 48వీఓవోఏ కు, 10వీఓవోల కు,శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు లోపు కిషోర్ బాలికల సంఘాల ఏర్పాటు.18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు లోపు అందరూ మహిళలను సంఘంలో చేర్చుట.60 సంవత్సరాల నుండి పై బడి ఉన్న వృద్ధుల మహిళలను సంఘాలు ఏర్పాటు చేయడం. జీరో సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు లోపు ఉన్న స్త్రీలు, పురుషులు, దివ్యాంగులతో విభిన్న ప్రతిభవంతుల పి డావ్వా డి సంఘాల ఏర్పాటు చేయ దం.పై నాలుగు అంశాలపై గురువారం నాడు జరిగిన శిక్షణలో అవగాహన కల్పించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో డి ఆర్ డి వో విద్య చందన, ఏపీఎం ఎన్ ఫ్ అనురాధ,ఏమేష్ అధ్యక్ష బి రోజా,ఏపీఎం మీరాబి,సి సి శ్రీను,సి సి పద్మ,సి సి రవి తదితరుల అధికారులు పాల్గొనుట జరిగింది.

## నర్సరీలను పరిశీలించిన అదనపు కలెక్టర్(ఎల్ బి),డి ఆర్ డి ఓ విద్యాచందన

- మొక్కల వివరాలను రికార్డులలో నమోదు చేయాలి



**పాల్వంచ(రూరల్),ఆగస్టు 14,ప్రజా జ్యోతి:**నర్సరీలలో మొక్కలు ఇచ్చిన వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని పెంచిన ప్రతి మొక్కకు అకౌంటబిలిటీ ఉండాలని అదనపు కలెక్టర్ (ఎల్ బి),డి ఆర్ డి ఓ విద్యాచందన సూచించారు. గురువారం పాల్వంచ మండలంలోని సూరారం,కొత్త సూరారం, సోములగూడెం,బిక్కుతండా, బసవతారక కాలనీ,గ్రామపంచాయతీల లో నర్సరీలు, మునగ,జామాయిల్ ప్లాంటేషన్ పనులను పరిశీలించడం జరిగింది.వన మహోత్సవం కార్యక్రమాన్ని ఈనెల చివరలోపు ఫిట్టింగ్,ప్లాంటింగ్ పూర్తిచేయాలని,నర్సరీలో మొక్కలు మొత్తం వినియోగించాలని,మొక్కలు ఎక్కడ పెంచేది రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు.చెరువు కట్టలపై తాటి, ఈత, ఖర్జూర ప్లాంటేషన్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ పోరండ్ల రంగా,కార్యదర్శులు బిందు,మంగ క్షేత్ర సహాయకులు చంటి,నాగేశ్వరరావు, లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

## భద్రాద్రి లీడింగ్ ఫైర్ మాన్ కి కేంద్ర హోంశాఖ అవార్డు



**భద్రాచలం టౌన్, ఆగష్టు 14 (ప్రజాజ్యోతి):**భద్రాచలం ఫైర్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న లీ డింగ్ ఫైర్ మాన్ ఎండీ సాదిక్ కి స్వా తంత్ర్య దినోత్సవం సందర్భంగా మెరిటోరియస్ సర్వీసెస్ అవార్డు కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భద్రాచలం ఫైర్ స్టేషన్‌లో లీడింగ్ ఫైర్ మాన్ చేస్తున్న ఎండీ సాదిక్ కి కేంద్ర అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలిపారు.

## గిరిజన ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :పీఓ రాహుల్



**భద్రాచలం,ఆగష్టు 14,ప్రజాజ్యోతి :** భారీ వర్షాల నేపథ్యంలో గిరిజన ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ సూచనల మేరకు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున గోదావరి వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలు ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

**ముఖ్య సూచనలు:**

★ **వాగులు, వంకలు:** భారీ వర్షాల సమయంలో నదులు, కాలువలు, చెరువులు మరియు వాటిపై ప్రవహిస్తున్న రోడ్లను దాటడానికి ప్రయత్నించవద్దు. పిల్లలను వాటికి దూరంగా ఉంచండి.

★ **తాగునీరు:** తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగండి. పరిసరాలలో నీరు నిలవకుండా చూసుకోండి.

★ **గర్భిణీలు:** ప్రసవం సమీపించిన గిరిజన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులకు లేదా వసతి కేంద్రాలకు తరలించాలని ఆయన వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు.

★ **విద్యార్థులు:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాల్లోని విద్యార్థుల పట్ల హెచ్‌ఎంలు, వార్డెన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలను వాగులు, వంకలకు వెళ్లకుండా చూడాలి మరియు క్యాంపస్ లో పరిశుభ్రత పాటించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య సేవలకు ఆటంకం కలగకుండా చూడాలని కూడా ఆయన అధికారులను ఆదేశించారు.

## క్రాంతి విద్యాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**భద్రాచలం టౌన్ ఆగష్టు 14 (ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణంలోని క్రాంతి విద్యా లయంలో కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రాంతి విద్యా సంస్థల డైరెక్టర్ సోమరౌత్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా క్రాంతి విద్యాసంస్థలకరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ పాల్గొని కార్యక్ర మాన్ని ఉద్దేశించి మాట్లాడుతూకృష్ణా ష్టమి వేడుకలు అనేది భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు నేటితరం తెలుసుకోవలసి నటువటి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు నని,మంచి చెడుల విచక్షణము ధర్మానికి – అధర్మానికి మధ్య గల భేదాలను తెలుసుకోవటానికి జీవన సాఫల్యం అంతరార్థాన్ని గ్రహించడానికి శ్రీకృష్ణుని యొక్క జీవన విధానం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. లోకం తీరుతెన్నులు జీవన సత్యాలు వంటి అనేకమైన సాంఘిక జీవనాన్నిగూర్చి శ్రీకృ ష్ణుని జీవితం స్పష్టంగా తెలియజేస్తుందని అన్నారు ఈ వేడుకలలో విద్యార్థులు వివి ధ సాంప్రదాయ వేషధారణలో అలరించారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గోకు లం వేడుకలలో శ్రీకృష్ణ గోపికల వేషదారులై విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టి కొట్టి వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సాంబ లక్ష్మి, పావురాల కన్యాకుమారి, ఆదిల క్ష్మి, ఆఫీస్ ఇంచార్జ్ దివ్య, అధ్యాపక అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువకుడిపై అల్లరి మూకల దాడి

- బంధువుల అమ్మాయి వెంట పడొద్దన్నందుకు దాడి
- పోలీసుల అదుపులో యువకులు

**పాల్వంచ(రూరల్), ఆగష్టు 14,ప్రజా జ్యోతి:** పాల్వంచ అమ్మాయితో సెంట ర్లో చోటు చేసుకున్నటువంటి సంఘటన, స్థానికులు తెలిపిన అటువంటి వివరాలు ప్రకారం,బంధువుల అమ్మాయి వెంట పడొద్దన్నందుకు అల్లరి మూక లు యువకుడిపై విచక్షణా రహితంగా దాడి చేశారని,ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో జరిగింది.పాల్వంచ వికలాంగుల కాల నీకి చెంది ఎలక్ట్రీషియన్ నరేష్ గురువారం పని నిమితం పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నుంచి వెళ్తుండ దమ్మపేట సెంటర్ చెందిన యువకులు మాటు వేసి అతడిపై విచక్షణా రహితంగా దాడి చేశారు.అ సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నటువంటి కానిస్టేబుల్ హుస్సేన్,తోటి కానిస్టేబుల్ తో,ఈ సంఘటనా స్థలానికి చేరుకొని అతి కష్టం మీద పరిస్థితిని అదుపు చేశారు.దాడి చేసిన వారిని పోలీస్ స్టేషన్కి తరలించారు.దాడిలో నరేశ్ తలపై తీవ్ర గాయమవగా చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.పోలీసులు ఇటువంటి ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





## ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర



**భద్రాచలం టౌన్,ఆగష్టు 14(ప్రజాజ్యోతి):**స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రాచలం బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన యాత్రలో స్వాతంత్ర ఉత్సవం వచ్చింది, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతి ఇంట్లో జాతీయ జెండాను ఎగరనివ్వండి ఎగురవేద్దాం, మాతరం మాతరం వందేమాతరం!. భారత్ మాతకు జిందాబాద్.అనే నినాదాలు తో అయ్యప్ప గుడినుండి అంబేద్కర్ సెంటర్ వరుకు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబెర్ కుంజా ధర్మా, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్.జిల్లాకౌన్సిలర్ నిడదవోలు నాగబాబు. మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి వెంకన్న, మండల ఉపాధ్యక్షలు ముత్యాల చంద్రశేఖర్ సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు.ములిశెట్టి రాంమోహన్ రావు, డిగ్రీ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఈడి బాంబు నిరీర్యం



**చర్ల, ఆగష్టు 14(ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన బీజాపూర్ జిల్లా టార్రెమ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని సి ఆర్ పీ ఎఫ్ 153 సి ఆర్ పీ ఎఫ్ 153ల బి డి (బాంబు నిర్మూలన) బృందం చిన్నగెలూర్–టార్రెమ్ రహదారిలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనుల భద్రత మందుపాతర నిర్మూలన విధులకు వెళ్లారు. మైన్ తొలగింపు విధుల్లో తోయనాల సమీపంలో విద్యుత్ తీగ కనిపించినప్పుడు చుట్టుపక్కల ప్రాంతాన్ని క్షుణ్ణంగా శోధించారు. ఈ శోధన సమయంలో తోయనాల సమీపంలోని ఒక ప్లాస్టిక్ కంటైనర్‌లో సుమారు 10 కిలోల బరువున్న కమాండ్ ఐ ఈ డి ని కనుగొన్నారు , ఇది దాదాపు 45–50 మీటర్ల పొడవున్న విద్యుత్ తీగకు అనుసంధానించబడి ఉంది. ఈ ఐఈడి ని సి ఆర్ పీ ఎఫ్ 153 బెటాలియన్‌కు చెందిన బి డి బృందం జాగ్రత్తగా సురక్షితంగా అక్కడికక్కడే నిరీర్యం చేసింది. భద్రత బలగాల నిరంతర పర్యవేక్షణ వలన ఈ ప్రాంతంలో పెద్ద ప్రమాదం తప్పింది బలగాలు మావోయిస్టుల కుట్రలను భగ్నంచేసారు .

## సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహనతో ఉచిత వైద్య శిబిరం



**అన్నపురెడ్డిపల్లి,ఆగస్టు 14,ప్రజా జ్యోతి :**అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గురువారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇంటింటి సర్వే చేసి, జ్వరం ఉన్నవారి నుంచి రక్త నమూనాలు సేకరించి మందులు అందించారు. సాధారణ జలుబు, దగ్గు సమస్యలతో బాధ పడుతున్న వారికి ఔషధాలు పంపిణీ చేశారు.డాక్టర్ ప్రియాంక సీజనల్ వ్యాధులపై ఆరోగ్య విద్య బోధించారు. దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికున్‌గునియా వంటి జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రజలు దోమ కాటుని నివారించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ లేకుండా చూడాలని, నీటి నిల్వ ప్రదేశాల్లో దోమల లార్వాలు ఉంటే ఆ నీటిని తొలగించాలని సూచించారు. డ్రై డే పాటించాలని, డెంగ్యూ దోమలు పెరిగే అవకాశం ఉన్న కొబ్బరి బొండాలు, టైర్లు, పగిలిన గాజు పెంకులు, కుండ పెంకులు, కూలర్లు, పూల కుండీలు, వాడి పడేసిన పాలిథిన్ కవర్లు, రోల్స్, ప్లాస్టిక్ సీసాలు, బకెట్లు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, రెండు వారాలకు మించి దగ్గుతో బాధపడుతున్నవారు ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సాధారణ కాన్పులు ఎర్రగుంట కేంద్రంలో ఉచితంగా నిర్వహిస్తున్నందున గర్భిణీ స్త్రీలు ఈ సేవను వినియోగించుకోవాలని, ప్రతి మంగళవారం మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక ఆరోగ్య మహిళ కార్యక్రమం జరుగుతుందని, అందులో మహిళలు పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, ఆరోగ్య పర్యవేక్షకుడు ప్రకాశ్‌రావు, సోనియా, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్త దుర్గభవాని, ఆశా కార్యకర్త కవిత పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగుల ఎంపిక







**ఇల్లందు, ఆగస్ట్ 14, ప్రజాజ్యోతి:**సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో నిర్వహించే 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్టు ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విధులలో వీరు కనబరిచిన క్రమశిక్షణ, కష్టం, శ్రమను గమనించిన సింగరేణి సంస్థ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేయాలని తోటి ఉద్యోగులకు కూడా మీరు స్ఫూర్తిదాయకంగా ఉండాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కావడంలో మీ కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు ఉన్నాయని తెలిపారు. ఎన్సిడబ్ల్యుఏలో కెఓసి 2 ఫిట్టర్ గా పనిచేస్తున్న బండి సీతారాములు ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక అయ్యారని, వీరిని కొత్తగూడెంలో సి అండ్ యండి బలరాం చేతుల మీదుగా సన్మానం చేయనున్నట్లు పేర్కొన్నారు. జెకె 5 ఓసీ ఈపి ఆపరేటర్ దారావత్ గోపి సింగ్, జెకె 5 ఓసీ ఈపి ఆపరేటర్ అరికల లక్ష్మణ్ రావు, కెఓసి 2 ఎలక్ట్రీషియన్ గుగులోత్ బసు, కెఓసి 2 హెడ్ ఓవర్మన్ తుమ్మ రాజేశ్వర్ రావు, సిహెచ్పి జనరల్ మజ్దూర్ రామచంద్రపురపు హేమంత్ కుమార్ లను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని, వీరిని జెకె కాలనీ సిఈఆర్ క్లబ్ లో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సన్మానం చేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరు కాగలరని కోరారు.

## దమ్మపేట మండలంలో పర్యటించిన మాజీ శాసనసభ్యులు మెచ్చా

- పలు శుభకార్యలకు హాజరైన మెచ్చా.





**దమ్మపేట,ఆగష్టు 14,(ప్రజాజ్యోతి):**అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలం, మందలపల్లి గ్రామం లో పర్సా సత్యనారాయణ లేటు, మంగాయమ్మ దంపతుల కుమారుడు సాయి ప్రసాద్ వివాహ వేడుకకు ,అదే గ్రామంలో తూముల ఫణీ కుమార్తె వివాహ వేడుకకు, దమ్మపేట కు చెందిన చిలకబత్తుల ఏసు, ఈశ్వరమ్మ దంపతుల కుమార్తె వివాహ వేడుకకు అశ్వారావుపేట నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరుల ఆశ్వీరదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో దమ్మపేట మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, బుడే, అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీను,మహేష్, ఈడ సత్యనారాయణ, రమేష్, తదితరులు ఉన్నారు.

# నాటి స్వాతంత్ర స్ఫూర్తి నేడు లేదు



- మతోన్మాదం అనే రక్కసితో.. పాలన సాగించాలని చూస్తున్నారు
- స్వాతంత్రం అంటే జండా మార్పు కాదు మన సంపద మనకే కావాలి
- రాజ్యాంగంలో సోషలిజం, లౌకికవాదం లేకుండా చేయాలనే కుట్ర జరుగుతుంది ... తమ్మినేని వీరభద్రం సిపిఎం జాతీయ కార్యవర్గ సభ్యులు
- ఉమ్మడి ఖమ్మం జిల్లా పట్ల గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కొన సాగుతుంది.... పోతినేని సుదర్శన్ సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**అశ్వారావుపేట, ఆగస్టు 14, ప్రజాజ్యోతి:** మతాలు, కులాలు అనేవి లేకుండా మన సంపదను విదేశీయులు కొల్లగొడుతున్నారన్న ఆకాంక్షతో స్వాతంత్రం పోరాటం కొనసాగించి పొందిన స్వేచ్ఛ స్వాతంత్రంలో నాటి స్ఫూర్తి నేడు పాలకులు లేకుండా చేస్తున్నారని సిపిఎం జాతీయ కార్యవర్గ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో ని సిపిఎం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు పాలకులు మతోన్మాదం అనే రక్కసిని ప్రజల్లో తీసుకెళ్తూ పాలన సాగించాలని చూస్తున్నారని, రాజ్యాంగంలో సోషలింగం లౌకికవాదం లేకుండా చేయాలనే కుట్ర జరుగుతుందన్నారు. స్వాతంత్రం అంటే మన సంపద మనకే కావాలి అనే ఆకాంక్షతో రగిలిందని జండా మార్పు కాదన్నారు. దేశంలో 90 శాతం సంపద పదిమంది వద్దకే వెళుతుందని, ఇలా జరిగితే పేద ప్రజల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందన్నారు. ఏ దేశానికి ఆ దేశం అభివృద్ధి చెందేందుకు అనుగుణంగా ఇతర దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నాయని, రష్యా దగ్గర మన దేశం మూడు చమురుకుంటే, మన దేశానికి సంబంధించిన విషయంలో అమెరికా ఆంక్షలు ఏంటని మండిపడ్డారు. అమెరికా నమ్మదగిన మిత్రుడు కాదని తొలి నుంచి సిపిఎం హెచ్చరిస్తుందన్నారు. ఇద్దరం స్నేహితులం అని మోడీ విర్రవీగుతూ వారికి సలాంలు కొట్టారని, ఇప్పుడు సుంకాల రూపంలో ట్రాంప్ స్నేహం అంటే ఏంటో చూపుతున్నాడన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా ట్రంప్ వ్యవహారం ఉందని ఇప్పటికే ప్రపంచంలో ఎక్కువ దేశాలు అమెరికాని వ్యతిరేకిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కూడా అమెరికా విధించిన సుంకాల వల్ల ఆర్థిక ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ బిజెపికి సహకరిస్తుందని అందుకు అన్ని ఆధారాలు దొరుకుతున్నాయన్నారు బీహార్లో 65 లక్షల ఓట్లు ప్రక్షాళన పేరుతో తొలగించడం అంటే దుర్మార్గం అన్నారు. ఇది బీహార్ సమస్య కాదని దేశవ్యాప్త సమస్యని దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియకు ప్రమాదం ఏర్పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పైన వ్యతిరేకత వస్తుందని, ఇచ్చిన హామీలను అమలు చేయలేక ఫోన్ టాపింగ్ బనకచర్ల వంటి అక్కర్లేని విషయాలను తెస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. సిపిఎం పార్టీ ఏ ఎన్నిక జరిగినా స్వతంత్రం గానే పోటీలోకి వెళ్తామని పోరాట పంతా ఉన్న సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పట్ల గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కొనసాగుతుంది... పోతినేని సుదర్శన్ సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కొనసాగుతుందని అశ్వారావుపేట నియోజకవర్గంలో పెదవాగు ప్రాజెక్ట్ ,భద్రాచలంలో గోదావరి కరకట్ట విషయాలను చూస్తే అర్థమవుతుందన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు పరిశీలించారు కానీ నిధులు విడుదల చేయలేదన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత నలుగురు ముఖ్యమంత్రులు రెండు పార్టీలు మారాయి గాని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 40 ఎకరాలు కూడా నీరు అందలేదన్నారు. రూ. 8వేల కోట్లతో మొదలుపెట్టిన సీతారామ ప్రాజెక్ట్ రూ.13 వేల కోట్లు ఖర్చుపెట్టిన ఇంకా రూ.6వేల కోట్లు అవసరం అవుతాయని అంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో అమలు చేయక పోతే పార్టీ పక్షాన పోరాటాలకు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య ,జిల్లా కమిటీ సభ్యులు చిరంజీవి నాయుడు, మండల కార్యదర్శి ప్రసాద్, మడిపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.